మేయర్ విజయలక్ష్మికి బెదిరింపులు

సిటీబ్యూరో, జూన్ 7(నమస్తే తెలంగాణ): నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఫోన్‌కాల్స్‌తో వేధిస్తున్నారంటూ బంజారాహిల్స్ పోలీసులకు మేయర్ పీఆర్‌ఓ ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి వేళల్లో ఫోన్లు చేస్తూ మేయర్‌ను బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మేయర్‌తోపాటు ఆమె తండ్రి కేశవరావు అంతుచూస్తానంటూ గుర్తుతెలియని వ్యక్తి బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. బోరబండలో చనిపోయిన సర్దార్‌కు సంబంధించిన వ్యక్తిగా ఆ ఆగంతకుడు చెప్పకొచ్చినట్టు పీఆర్‌ఓ తెలిపారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ సూచనల మేరకు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్, టిఎస్ వద్ద గల సర్వే నెం. 403/పిలో, బ్లాక్-డి, వార్డ్ నెం.10, టి.ఎస్.నెం. 20/2లో లొకేషన్ నిర్ధారించబడిన, సర్వే నెం.129/73లో 3696 చ.మీటర్లు విస్తీర్ణం మున్సిపల్ నెం.8-2-282/ఎ కలిగిన ఆస్తి, 1993లో ల్యాండ్ గ్రాబింగ్ స్పెషల్ కోర్టు ద్వారా మరియు ఆతరువాత తెలంగాణ ప్రభుత్వంచే టౌన్ సర్వే రికార్డును సరిచేయబడిన ఆస్తి (సరిహద్దులు: ఉత్తరం: రోడ్, దక్షిణం: రాజధరం కరన్ ఆస్తి, తూర్పు: ఇం.నెం.8-2-283 (లాల్ ఇజ్‌గా పేరొందినది), పడమర: ఇం.నెం.8-2-282 మరియు 8-2-282/ఎ/4)ని మెసర్స్ ఎ.ఇ.విజన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎల్ఎలెపి, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ అస్లాం బిన్ మహ్మద్, శ్రీ మోసిన్ బిన్ మహ్మద్, శ్రీ వివిఎస్ శ్యామ్ కుమార్, శ్రీ విజయ్ మద్దూరి, శ్రీమతి ఉప్పనేని లక్ష్మి తనుజా, శ్రీ మహ్మద్ అహ్మద్, శ్రీ రామకృష్ణ గేడెల, శ్రీ బి.జె.వి.ఎస్.పి వరుణ్ వారి నుండి తగిన అమ్మకం ప్రతి ఫలానికి కొనుగోలు చేయలని ఉద్దేశిస్తున్నారు.

అందువల్ల సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదే మనగా, ఎవరేని వ్యక్తి/వ్యక్తులకు పై సదరు ఆస్తికి సంబంధించి ఏదేని హక్కు, టైటిల్, ప్రయోజనం కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేదీనుండి ఏడు రోజులలోగా సదరు ఆస్తికి సంబంధించిన అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించండి, లేనిచో నా క్లయింట్ దాని పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ పొందుటకు ముందుకు సాగడం జరుగుతుంది మరియు ఆతరువాత ఎలాంటి క్లెయిలు పరిగణించబడవు మరియు అన్ని హక్కులు నా క్లయింట్ పేరున వదులుకున్నట్లుగా భావించబడును.

సం/- ఐ.రమేష్, B.Com, L.L.M, అడ్వకేట్,
చాంబర్: శ్రీ సాయి నిలయం, 9-1-19/48, వినాయక నగర్, లంగర్ హౌస్, హైదరాబాద్-008,
మొబైల్ నెం.9246546715

మందుబాబులు మారరా..!

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మద్యం మత్తులోనే..

రోజుకు 5నుంచి 10 ప్రమాదాలు.. సగటున నలుగురు మృతి

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నా మారని మందుబాబులు

పట్టుబడుతున్న వారిలో ద్విచక్రవాహనదారులే అధికం..

సిటీబ్యూరో, జూన్ 7 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ పరిధిలో రోజురోజుకు పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు కలకలం సృష్టిస్తున్నాయి. జరుగుతున్న ప్రమాదాల్లో 80శాతం ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడంతోనే అని పోలీస్ రికార్డుల ద్వారా తెలుస్తోంది. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న మందుబాబులు.. వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను తోడేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎంత అవగాహన కల్పించినా, ఎన్నిసార్లు జరిమానాలు విధించినా.. చివరకు జైలు శిక్షలు కూడా విధించినా వాహనాలు నడిపే మందుబాబుల్లో మార్పు రాకపోవడం విచారకరం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో ప్రతి రోజు కనీసం 5నుంచి 10 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటుండగా వాటిలో ప్రతిరోజు సగటున నలుగురు మృతిచెందుతున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టినప్పటికీ మందుబాబుల్లో మార్పురాకపోవడంతో ప్రమాదాలు కొనసాగుతున్నాయి.

నెలరోజుల్లో 1500మంది పట్టుబడ్డారు..

రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా సైబరాబాద్ పోలీసులు కమిషనరేట్ పరిధిలో గతనెల రోజులుగా 4 వారాంతరాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో సుమారు 1500మంది పట్టుపడ్డారు. కేవలం నాలుగు శనివారాల్లో చేసిన తనిఖీల్లోనే ఇంతమంది పట్టుబడ్డారంటే ఇక ప్రతిరోజు పోలీసులకు దొరకకుండా ఎంతమంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

ద్విచక్రవాహన దారులే అధికం..

మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులే ఉంటున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఒక నెలలో నమోదైన కేసులను పరిశీలిస్తే ... మే 24న జరిగిన తనిఖీల్లో 252మంది వాహనదారులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడగా అందులో 199మంది ద్విచక్రవాహనదారులే ఉన్నారు. మే 17న జరిగిన తనిఖీల్లో పట్టుబడిన 306 మందిలో 346 మంది ద్విచక్రవాహనదారులే ఉన్నారు. మే 10న జరిగిన తనిఖీల్లో పట్టుబడిన 238మందిలో 189మంది ద్విచక్రవాహనదారులు ఉన్నారు. మే 3న జరిగిన తనిఖీల్లో 238మంది పట్టుబడితే 187మంది ద్విచక్ర వాహనదారులు ఉండగా, మే 30న జరిగిన తనిఖీల్లో 305మంది మందుబాబులు పట్టుబడగా వారిలో 242మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి.

ప్రవర్తన మారకుంటే జైలు తప్పదు..

మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారికే కాకుండా ఇతరులకు కూడా ప్రాణపాయమని, మద్యం సేవించేందుకు బయటకు వచ్చినవారు డ్రైవింగ్ కోసం మద్యం సేవించనివారిని తోడుగా తీసుకెళ్లాలని లేదా క్యాబ్, రాపిడో వంటి వాహనాలను ఆశ్రయించి క్షేమంగా ఇళ్లకు చేరాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ ప్రమాదాలకు మద్యం మత్తే కారణమని పోలీసులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించామని ఇందులో భాగంగానే వారాంతరాలతో పాటు సాధారణ రోజుల్లో కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు అధికారులు తెలిపారు. మద్యం సేవించి పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నారు.

కొత్త బోగీలు లేనట్లే!

(మొదటిపేజీ తరువాయి)

చేరుకోవడంలో జాప్యం జరుగుతున్నదని పలువురు మెట్రో ప్రయాణికులు వాపోతున్నారు.

అదనపు బోగీలకు మరో ఏడాది

నిజానికి గతేడాది జూలై నాటికే కొత్త బోగీలను ఏర్పాటు చేసుకోవాలని మెట్రో భావించింది. కానీ ఎల్ అండ్ టీ ఆసక్తి చూపలేదు. ఇప్పటికే నిర్వహణ భారం పేరిట అరకొర వసతులతోనే సేవలను అందిస్తుండగా... కొత్త బోగీలు అసాధ్యమేనన్నట్లుగా వ్యవహరించింది. ఇక హెచ్ఎంఆర్ఎల్ కూడా అంతగా దృష్టి సారించలేదు. దీంతో మెట్రో ప్రారంభమై దాదాపు ఆరేళ్లు గడిచినా కొత్త బోగీల ఊసే లేకుండాపోయింది. అయితే ఇటీవల కాలంలో క్రమంగా పెరుగుతున్న మెట్రో ప్రయాణికులతో సాధారణ సమయంలోనూ స్టేషన్ల వద్ద భారీగా రద్దీ ఏర్పడుతున్నది. దీంతో అదనపు బోగీలు లేకపోవడంతో కిక్కిరిసిన జనాల మధ్య ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో అదనపు బోగీలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు డిమాండ్ పెరిగింది. పరిమితికి మించి కొన్ని సందర్భాల్లో ప్రయాణించాల్సి వస్తున్నదని, హెచ్ఎంఆర్ఎల్ ఎట్టకేలకు కొత్త బోగీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించినా... ఇప్పటివరకు ఆ దిశగా అడుగులు పడలేదు.

ఒక వేళ ఆర్డర్ చేసినా..

తొలి దఫా నాలుగు బోగీలు, మరో దఫా 6 బోగీలను తీసుకు వచ్చేలా పుణే కోచ్ ఫ్యాక్టరీని కోరాల్సి ఉంది. ఒకవేళ ఆర్డర్ చేసినా... మెట్రో చేతికి అందడానికి కనీసం 9-12 నెలల సమయం పట్టనున్నది. ఈ క్రమంలో ఇప్పటికిప్పుడు మెట్రో సంస్థ బోగీల కోసం ఆర్డర్ చేసినా... ఏడాది తర్వాతే వాటిలో ప్రయాణించే వీలు ఉంది. అప్పటివరకు మెట్రో ప్రయాణికులు కొత్త బోగీల ఊసే లేకుండా... అవసరాన్ని బట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకుని, మెట్రో రద్దీ బాధల నుంచి బయటపడాల్సిందే.

భార్యతో గొడవ.. పక్కింటి యువతిపై దాడి

మద్యం మత్తులో భార్యపై కత్తితో దాడికి యత్నం

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 7: భార్యాభర్తల మధ్య గొడవ.. ఓ యువతి ప్రాణాపాయ స్థితికి దారితీసింది. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన సలీమ్(60), రేష్మ దంపతులు బక్రీద్ పండుగ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి టీఎన్జీవో కాలనీలోని కూతురు ఇంటికి వచ్చారు. శుక్రవారం రాత్రి సలీమ్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యతో పెద్దఎత్తున గొడవపడ్డాడు. కత్తితో దాడికి యత్నించాడు. భయంతో రేష్మ ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీసింది. పక్కింట్లో ఉండే జుబేదా అనే యువతి గొడవ జరిగిన ఇంట్లోకి వెళ్లింది. మద్యం మత్తులో ఉన్న సలీమ్.. జుబేదాను చూసి, తన భార్య అనుకుని, కత్తితో దాడికి పాల్పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, గాయపడ్డ జుబేదాను దవాఖానకు తరలించారు. సలీమ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏఐజీలో స్వల్ప అగ్నిప్రమాదం

కొండాపూర్, జూన్ 7 : గచ్చిబౌలిలోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ (ఏఐజీ) దవాఖానలో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దవాఖానలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన దవాఖాన సిబ్బంది మంటలను అదుపు చేస్తూ, ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగలేదు. కాగా అంబులెన్స్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం.

కుటుంబ కలహాలు.. రైలు కిందపడి మహిళ ఆత్మహత్య

మారేడ్‌పల్లి, జూన్ 7: కుటుంబ కలహాలు, భర్తతో గొడవపడి తీవ్ర మనస్తాపానికి గురైన ఓ మహిళ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోగా, ఆమెనును కాపాడబోయిన తండ్రి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. బాలానగర్, ఫతేనగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఆసిఫ్‌కు బేగంపేట పాటిగడ్డ ప్రాంతానికి చెందిన అలియా బేగం (26)తో గత 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు. కొంతకాలంగా కుటుంబ కలహాలు, భర్తతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం అలియా బేగం పాటిగడ్డలోని తన పుట్టింటికి వచ్చింది. జీవితంపై విరక్తి చెందిన ఆమె శనివారం సంజీవయ్య పార్కు రైల్వే స్టేషన్‌లో ట్రాక్‌పై వెళ్తూ.. ఎదురుగా వచ్చిన రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నది. గమనించిన ఆమె తండ్రి కూతురిని కాపాడబోగా అతనికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించగా, గాయపడిన అతడిని దవాఖానకు తరలించారు.

గ్రేటర్ బెర్త్ హుళక్కేనా?

(మొదటిపేజీ తరువాయి)

గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజన్‌కుమార్ యాదవ్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ప్రధానంగా ఉన్నారు. కానీ ఇటీవల ఎమ్మెల్సీ కేటాయింపుల్లోనూ వీరికి ఛాన్స్ దక్కలేదు. తాజాగా మంత్రివర్గ విస్తరణలోనైనా వీరికి పదవి వరిస్తుందా లేదా? అనేది ఇప్పుడు జోరుగా చర్చ సాగుతున్నది. అంతేకాదు రాహుల్ గాంధీ స్థాయిలో చక్రం తిప్పే పరపతి ఉన్న మధుయాష్కికి మంత్రి పదవి రాకుండా ఓ ముఖ్య నేత అడ్డుకుంటున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు మంత్రి పదవి కోసం మల్‌రెడ్డి యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. హస్తినాలో అనేకసార్లు చక్రం తిప్పుతున్నా ఆయన కోరిక మాత్రం తీరడం లేదు,.ఎలాగైనా రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రి వర్గంలో బెర్త్ ఖరారు చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా గతంలో రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్షీ ఉన్నప్పుడు కాస్త గట్టిగానే ప్రయత్నాలు చేశారు. ఆమె నుంచి భరోసా రావడంతో ఇక బుగ్గకారులో తిరగడమే తరువాయి అనుకున్నారు. కానీ ప్రతిసారీ మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నది. ఇదే క్రమంలో దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షీ నటరాజన్ రావడంతో మల్‌రెడ్డి పరిస్థితి కాస్త గందరగోళంగానే మారింది. దీంతో ఆయన సన్నిహితులతో పాటు రాష్ట్ర పార్టీ పెద్దలకు సైతం తాను గతంలో చేసిన గట్టి ప్రయత్నాల తీరును ఏకరువు పెట్టుకొని వాపోయినట్లు సమాచారం. అనంతరం తన ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసి చివరకు అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలహారిస్ దాకా తన పైరవీలను విస్తరించడం ఆ సందర్భంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ అటు అధిష్ఠానం... ఇటు రాష్ట్ర పెద్దల నుంచి ఎలాంటి భరోసా లభించలేదు. ఈ సారైనా మంత్రి పదవి దక్కుతుందో లేదో తేల్చుకోవడానికి ఆయన సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. కాగా, ఓ ఉర్దూ పత్రిక ఎడిటర్ ఎమ్మెల్సీ అమర్ అలీఖాన్ కూడా మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు కనిపించడం లేదంటూ పార్టీవర్గాలు చెబుతున్నాయి.

సినారె సాహిత్య వైభవాన్ని భావితరాలకు అందించాలి

తెలుగు యూనివర్సిటీ, జూన్ 7 : తెలుగు సాహిత్యంలో అక్షర సేద్యం చేసిన సినారె సాహితీ వేత్తలకు ఆదర్శ ప్రాయులని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అన్నారు. హైదరాబాద్ కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం దర్బార్ హాల్లో సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో సినారె సాహిత్యోత్సవం శనివారం జరిగింది. డాక్టర్ సినారె కవిత స్మరణ వేళలో ఆవిష్కరణ చేసిన విద్యాసాగర్ ప్రసంగిస్తూ ..ఎవరైనా మాతృ భాషను విస్మరిస్తే మేధావి కాలేరని అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య ఎన్ గోపి ప్రసంగిస్తూ ..సినారె సాహిత్య పరిమళాలను, వైభవాన్ని భావితరాలకు అందించేలా చేస్తున్న కృషిని ప్రశంసించారు. సాయంత్రం జరిగిన సాహిత్య ఉత్సవం ముగింపు కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి ముఖ్య అతిథిగా పాల్గొని సినారె కలకాలం నిలిచిపోయే సినీ గీతాలు రచించారని తెలిపారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ సాధారణంగా ఎవరినైనా సమకాలీకులు మెచ్చరని, కానీ డాక్టర్ సి నారాయణరెడ్డికి అందరి మన్ననలు లభించాయని తెలిపారు.

డాక్టర్ సి.నారాయణరెడ్డి విశ్వంభర దీర్ఘకావ్యం పంజాబీ, మలయాళ అనువాదాలను, ప్రపంచపదులు తమిళ అనువాదాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించి అనువాదకులను సత్కరించారు. శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జె. చెన్నయ్య మాట్లాడుతూ.. సినారె సాహిత్యోత్సవాన్ని మొదటిసారిగా హైదరాబాద్‌లో నిర్వహించామని, ఇకపై ప్రతి సంవత్సరం జూన్‌లో సినారే జన్మస్థలం హన్మాజీపేటలో నిర్వహిస్తామని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ సూర్య ధనుంజయ్ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా దక్షిణ ప్రాంతీయ అధికారి డాక్టర్ పత్తిపాక మోహన్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ అధ్యక్షురాలు సి. గంగ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం

★మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861.
NT-325342

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325347

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736.
NT-325345

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552.
NT-336499

సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం

★సంపూర్ణ వృద్ధుల ఆశ్రమం: వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గంటలు నర్సులు, ఆయాలతో హోం & హోంనర్సింగ్. Peerzadiguda, Uppal. శర్మ: 7901456214.
NT-325272

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747.
NT-330862

RENT / LEASE

★200 Sq.yds. East Face Plot with 10x10 Shed, Bathroom and Compound Wall. Rent: 12,000/- per Month. Backside of Zudio Uppal, Shanthi Nagar, Uppal. Cont: 9912630666.
NT-343072

PLOT FOR SALE

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ & EMI తో కలవు. ఫోన్: 8109994456.
NT-325330

★జడ్చర్ల ఐటీ & గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో హైదరాబాద్ - బెంగళూరు హైవేలో నివాస ప్లాట్లు మార్కెట్ ధర కంటే 20% తక్కువ. 11 లక్షల నుండి ప్రారంభమవుతుంది. కొన్ని ప్లాట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. కాల్ చేయండి: 9515032788.
NT-336381

HMDA PLOTS

★Foxconn Estates @ ఎలిమినేడు కొంగర కలాన్ దగ్గర Rs. 13,500/- Sq.Yd., ORR Exit No.10 బండరావిరాల, Rs. 22,000/- Sq.Yd., ఆ॥డె॥ స్పాట్ రిజి॥. ఫోన్: 8464919899.
NT-343034

LAND FOR SALE

★మన తెలంగాణ మరియు ఆంధ్ర రెండు తెలుగు రాష్ట్రాలలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో 1/2 (అర) ఎకరం కేవలం 12.50 లక్షలు మాత్రమే. Ph: 9177619716.
NT-343067

FLAT FOR SALE

★Jodimetal Narapally Ultra Affordable 2BHK Flat 846 Sft. for 28 Lakhs only. 2 Flats Left Ready to occupy, Including Amenities. Ph: 9381207529.
NT-2155

★AS Rao Nagar New 3BHK, 1920 Sq.Ft. North Face, Stilt + 3 Floors, NIPUN Developers, Cell: 9849038879, 9652516398.
NT-325279

★బండ్లగూడ జాగీర్ కిస్మత్‌పూర్ 1100 SFt. (E/Face) & Car పార్కింగ్ 24 hr. Water అప్పా జంక్షన్ దగ్గరలో అమ్మబడును. Price: 52 Lakhs (Negotiable). 9866008424.
NT-325348

HOUSE FOR SALE

★Medipally Maruthi Nagar: South / East Face House, Ground Floor, 4 Shutters 950 Sft. 1st Floor, 2BHK 950 Sft. for Sale. Phone No: 9849009729, 9533213927.
NT-342980

★Semi Commercial House 200 S.yds., East, 10 + years, G+1, 3000 Sft. # Suncity, Bandlaguda Jagir, 10 Mnts-Gachibowli. Price: 3 Cr. # Bank Loan. 9951710980, 7702104140.
NT-325277

WANTED TEACHERS

★Wanted (PGT / TGT) Teachers for All Subjects with Good English Communication Skills for a CBSE School at Amravati Maharashtra. Sal: 16K to 20K along with Accommodation. Freshers also Welcome. Contact: 8329729040.
NT-9555

WANTED TEACHER'S

One reputed HIGH SCHOOL Saroor Nagar, Hyderabad. English, Social, Physics, Biology, Hindi and Primary.
9948972297
8790638169

WANTED

jobs Apply Now!

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

★ఘట్‌కేసర్ నందు లేడీస్ హాస్టల్‌లో వంటమాస్టర్లు (భార్యాభర్తలు), హౌస్‌కీపింగ్ (భార్యాభర్తలు) కావలెను. వసతి, భోజనం ఫ్రీ + జీతం. Ph: 8897150350, 9949338350.
NT-325349

LOANS

★ఇల్లుపై రుణాలు 80% ఆదాయ పత్రం లేకున్నా, ప్లాన్ లేకున్నా, కమర్షియల్, ఇండస్ట్రీ రుణాలు, Best Bank and best Rates, No Advance. 9100168293.
NT-342984

CHANGE OF NAME

★I, SHRUNGAVARAPU GAAYATHRI INDIRA had Changed My Name from KORLAPU GAYATRI, R/o. H.No. 5283, MAC Society, BHEL, Sangareddy Dist.
NT-12332

★I, GANDHAM SIDHARDHA, S/o. Late Gandham Padmanabham, R/o. Flat No. 401, Sri Poulomi Arcade, Road No. 1, Doctors Colony, Saroornagar, R.R. Dist., T.S-500 035. Changed my Name as *GANDHAM SIDDARDHA*.
NT-347204

★I, *DHATHRIKA GANGAMANI*, D/o. Dhathrika Satyanrayana, R/o. P.No. 37, Dwarakamai Nagar Colony, Vanastalipuram, Rangareddy. Changed My Name as *DHATRIKA GANGAMANI* for all future purpose.
NT-342983

LOST

★I, BORRA VENKATA SESHAGIRI RAO, S/o. Borra Sayoji Rao, R/o. Flat No. 402, Block-A, Sri Kalki Gardens, Madinaguda, Miyapur, Hyderabd-500 049, Telangana State. Lost My Passport No. N9459324. If found, pls. Call: 9866579019.
NT-325284

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మత్తుమందు ఇచ్చి మహిళ పై లైంగికదాడి..

- బలవంతంగా కారులో తీసుకెళ్లి మరోసారి..
- ఫొటోలు, వీడియోలతో బెదిరింపులు
- పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

బేగంపేట, జూన్ 7: భర్తతో మనస్పర్థల కారణంగా దూరంగా ఉంటున్న ఓ వివాహితకు మత్తు మందు ఇచ్చి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. బేగంపేట ప్రాంతానికి చెందిన ఓ మహిళ(37)కు 2013లో వివాహం కాగా.. భర్తతో మనస